VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 36, పేజీలు - 08

సోమవారం, జూన్ 3, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## అరుణాచల్‌లో బీజేపీ హ్యాట్రిక్, సిక్కింలో అధికార పార్టీ ప్రభంజనం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా ఎన్నికల సందడి ముగియగా పార్టీలు, ప్రజలు, అభ్యర్థులు ఇక ఫలితాల గురించి వేచి చూస్తున్నారు. మరోవైపు ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ విడుదల కాగా గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. అయితే తుది ఫలితాలు జూన్ 4 వ తేదీన వెల్లడి 6లో

## కేజ్రీవాల్ సరెండర్

- ముగిసిన కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ గడువు
- తీహార్ జైల్లో లొంగిపోయిన ఢిల్లీ సీఎం
- ఈడీ అభ్యర్థన మేరకు కోర్టు జూన్ 5 వరకూ జుడీషియల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బెయిల్ గడువు ముగిసిన క్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహార్ జైల్‌లో లొంగిపోయారు. అంతకు ముందు రాజ్‌ఘాట్‌కి వెళ్లి మహాత్మ గాంధీకి నివాళులు అర్పించారు. కన్నాట్ ప్లేస్‌లో హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఆ తరవాత జైలుకి వెళ్లారు. ఆ వెంటనే ఢిల్లీ రౌజ్ అవెన్యూ 6లో

## వర్షంలోనే తెలంగాణ దశాబ్ది వేడుకలు

- హాజరైన గవర్నర్, సీఎం 6లో
- ట్యాంక్ బండ్ పై అంబరాన్నంటిన సంబరాలు







# గత పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

- రాష్ట్ర సంపద మొత్తం వారి చేతుల్లోనే - ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ - ఇళ్లు లేని పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం


**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఆ తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడ పతాకావిష్కరణ అనంతరం సీఎం రేవంత్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత ప్రముఖ కవి అందెశ్రీ రచించిన తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుదీర్ఘంగా ప్రసంగించిన సీఎం రేవంత్ పదేండ్ల పాలనలో తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అది భౌతిక విధ్వసం మాత్రమే కాదు తెలంగాణ మూల స్వభావమైన స్వేచ్ఛ పై దాడి జరిగిందని విమర్శించారు. సామాజిక న్యాయం మేడిపండు చందంగా మారిందని ప్రజలందరికీ చెందాల్సినరాష్ట్ర సంపద గుప్పెడు మంది చేతుల్లోకి చేరిందని ఆరోపించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు విధ్వంసానికి గురయ్యాయి. ఆర్థిక విధ్వంసం సంగతి చెప్పనక్కర్లేదని అన్నారు.ప్రజలే, ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణలో ఉందని ఈ ప్రజా ప్రభుత్వంలో జరుపుకుంటున్న మొదటి ఆవిర్భావ దినోత్సవం ఇదని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఈ ఆవిర్భావ దినోత్సవానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ పదో వార్షికోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉత్సవాలకు సోనియా గాంధీని ఆహ్వానించడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. బిడ్డ ఇంట్లో శు భకార్యానికి తల్లికి ఆహ్వానించడం కోసం బిడ్డకు అనుమతి కావాలా? ఏ హోదాలో ఏ పదవిలో ఉన్నారని మహాత్మాగాంధీని జాతి పితగా గుర్తుంచుకున్నాం? తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు ఈ సమాజం సోనియాను గుర్తుంచుకుంటుంది. తెలంగాణతో సోనియా గాంధీది పేగు బంధం. రాజకీయ బంధం కాదు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందుకే జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఉంచాలని నిర్ణయించాం. అందెశ్రీ రాసిన గీతాన్ని రాష్ట్ర గేయంగా ఉంటుందని విశ్వసించి ఆ గీతాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నాం. తెలంగాణ చిహ్నం జాతి చరిత్రకు అద్దం పట్టేది. జాతి చరిత్ర అందులోనే ప్రతిబింబిస్తుంది. తెలంగాణ అంటేనే ధిక్కారం, పోరాటం అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నంలో ధిక్కారం, పోరాటం ప్రతిబింబించాలి. అందుకే ఆ సూచనలకు అనుగుణంగా కొత్త చిహ్నం రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్ ను టీజీగా మార్పు చేశాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లిగా ఉండాలి. తెలంగాణ తల్లి అంటే కష్టజీవి, కరుణామూర్తి వీటితో తెలంగాణ తల్లి రూపానికి పునరుజ్జీవం పోస్తాం" అని రేవంత్ రెడ్డి అన్నారు.

### గ్రూప్ - 1 నోటిఫికేషన్

తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్లు, 6లో

## ఏపీలో కూటమికి తిరుగులేని విజయం

- కౌంటింగ్ రోజు వైసీపీ కుట్రల్ని తిప్పికొట్టాలి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తమ కూటమి తిరుగులేని విజయం సాధిస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ రోజు చాలా అప్రమత్తంగా ఉండాలని, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూటమి విజయం కోసం మంచి సమన్వయంతో పనిచేశారని కితాబిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు నేతలు, కార్యకర్తలు బాగా కష్టపడ్డారన్నారు.

### కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు చంద్రబాబు పలు జాగ్రత్తలు

టీడీపీ అధినేత చంద్రబాబు ఆదివారం కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో జూమ్ కాల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో 6లో

## మన ప్రత్యర్థులు దేనికైనా సమర్థులు

- కౌంటింగ్ వేళ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి



**తాడేపల్లి (ప్రశ్న న్యూస్)** వ్యవస్థలను మేనేజ్ చేయడంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి అని, జూన్ 4న ఓట్ల లెక్కింపు రోజున కుట్ర జరిగే అవకాశం ఉందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, అక్రమాలు చేసైనా గెలిచేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తారని సజ్జల ఆరోపించారు. 6లో

## అధికారం లేకున్నా ప్రజల కోసం పని చేయాలి

- గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసమన్న కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని ప్రతి ఒక్కరికీ శు భాకాంక్షలు చెప్పుకోవాలని అన్నారు. కొన్ని క్షణాలు చాలా గొప్పగా 6లో

## వాహనదారులకు బ్యాడ్‌న్యూస్

- పెరిగిన టోల్ ఛార్జీలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వాహనదారులకు బ్యాడ్ న్యూస్ టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. పెరిగిన టోల్ ఛార్జీలు నేటి ఆదివారం అర్ధరాత్రి నుంచి (సాంకేతికంగా జూన్ 3 నుంచి) అమలు కానున్నాయి. సాధారణంగా అయితే ఏటా ఏప్రిల్ 1వ తేదీన టోల్ ఫీజులను పెంచుతుంటారు. ఈసారి దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్‌హెచ్ఏఐ ను ఎన్నికల 6లో

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్

- కానిస్టేబుల్ కిష్టయ్య కూతురికి ఆర్థిక సాయం
- ఎంబీబీఎస్ చదివించటమే కాకుండా పీజీ కోర్సుకు ఆర్థిక మద్దతు
- కిష్టయ్య కుటుంబంతో కలిసి భోజనం చేసిన కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అవతరణ దినోత్సవం వేళ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గొప్ప మనసు చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. కిష్టయ్య ప్రాణత్యాగంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకుంటూ వస్తున్నారు. 6లో

## పోస్టల్ బ్యాలెట్లపై సుప్రీంను ఆశ్రయించిన వైసీపీ

- పోస్టల్ బ్యాలెట్ల అంశంలో ఏపీ హైకోర్టులో వైసీపీకి ఎదురుదెబ్బ
- ఈసీ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమన్న ఏపీ హైకోర్టు
- సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసిన వైసీపీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పోస్టల్ బ్యాలెట్లపై ఆర్వో సీల్ విషయంలో ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తిన్న వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం-13ఏపై ఆర్వో సంతకం, స్టాంపు, హోదా వివరాల విషయంలో ఈసీ వాదనలను సమర్థిస్తూ శనివారం ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈసీ ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఏపీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వైసీపీ సుప్రీంకోర్టులో 6లో

## హైదరాబాద్‌తో ఏపీకి తెగిన బంధం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి బంధానికి తెరపడింది. తెలంగాణ, ఏపీగా ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత రాజధాని లేని విభజిత ఏపీకి హైదరాబాద్‌ను పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగిస్తూ కేంద్రం ప్రకటించింది. ఈ గడువు జూన్ 1తో ముగిసింది. ఇకపై హైదరాబాద్ తెలంగాణకు శాశ్వత రాజధానిగా కొనసాగనుంది. విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని 6లో

# శ్రీశైల క్షేత్రంలో శాశ్వత అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యనిరవాహణాధికారి**



**శ్రీశైలం(ప్రశ్న న్యూస్ )** శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ కు కర్ణాటక వాస్తవ్యులు దేవిరెడ్డి 1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం . ఫణిధర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఆదివారం బిహెచ్ఎల్ టౌన్షిప్ లో గల శిరిడీ సాయిబాబా దేవాలయ కమ్యూనిటీ హాల్ లో స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 140 మందికి ఎత్తు,బరువు,రక్తపోటు, షుగర్,పల్స్,దంత, ఎముకల పరీక్షలతో పాటు ఈసీజీ మొదలగు పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య కార్డియాలజిస్ట్ మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ, ధ్యానము, నడక వంటివి కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్,పాలు,చేపలు, గ్రుడ్లు,తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీహెచ్ఎల్ కమిటీ సభ్యులు గుప్తా, ఫణీందర్, మాధవరావు, విఠల్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్, నాగమణి,భాస్కర్, శాంతకుమారి, తార, లతాగుప్త,స్టార్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ అభి,డాక్టర్ అనిత,డాక్టర్ నవీన్ జక్కుల, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ప్రజ్వరిల్లేల్లా పనిచేయాలి: డాక్టర్. రాజేశం



అమీర్ పేట్(ప్రశ్న న్యూస్) స్వరాష్ట్ర కల సాకారమై అభివృద్ధి ఫథంలో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రాజేశం అకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతు గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. ఇక ప్రతి ఉద్యోగి తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ప్రజ్వరిల్లే విధంగా పని చేయాలని వచ్చే 2025 వరకు క్షయ వ్యాధి నిర్మూలన కోసం సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా



ఉందని గుర్తుచేసారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో క్షయ నియంత్రణ కార్యక్రమంలో తెలంగాణ 5వ స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్ర సిబ్బంది, జిల్లా క్షయ నియంత్రణ కేంద్రం సిబ్బంది పాల్గోన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్ స్నేహ శబరిశ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్నేహ శబరిశ్ హెచ్ఎంసీ అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన జాతీయగీతం ఆలపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమ బాట పట్టి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఉన్నారు.

# కిష్టాపూర్ గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన..!!

**- గ్రామ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా తెలంగాణ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తాజా మాజీ తిరునగరి గోదావరి వెంకట రాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగుల గారి సుధాకర్ గౌడ్ జెండాను ఎగరవేశారు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకొని పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ మొట్టమొదటి మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు త్యాగం వల్లనే తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్నాం తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత కేవలం కెసిఆర్ దే నని కొనియాడారు ఈ పది సంవత్సరాలు కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎనలేని విధంగా అభివృద్ధి పదంలో కానీ సంక్షేమ ఫలం లో గాని ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కేవలం తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి చేసిన ఘనత కేవలం కెసిఆర్ దే అని గ్రామ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ తాజా సర్పంచ్ గోదావరి వెంకటరములు, ఉప సర్పంచ్ కొండపురం కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ యువజన గ్రామ అధ్యక్షుడు వరిగుంతం నాగరాజు, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ మాల్కె నరేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేరిపల్లి రాజయ్య, మాల సుధాకర్, శేరిపల్లి ప్రశాంత్, వార్డు మెంబర్ దూదేకుల వాయథ్, చింతకాయల కిషన్, పసుల మల్లేష్, సాదుల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ బాలస్వామి చేతుల మీదిగా ఉత్తమ సేవ పథకం అందుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పతాకావిష్కరణ సంధర్భంగా మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డా.శ్రీ.బి.బాలస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ. ముందుగా అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్పూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని ఆయన కోరారు.తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది గొప్ప, గొప్ప వ్యక్తులు తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని అన్నారు . అదే విదంగా పోలీసు శాఖ లో పనిచేసే ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది తమ వంతు బాధ్యతగా ప్రజా రక్షణే కర్తవ్యంగా.. ప్రజల సేవయే ధ్యేయంగా పనిచేస్తు తెలంగాణ పోలీసు సేవలను ప్రజలకు అందించి తెలంగాణ పోలీసుకు మరియు జిల్లా పోలీస్ శాఖకు మరింతగా మంచి పేరు వచ్చేవిధంగా పనిచేయాలని అన్నారు, అదేవిధంగా కలిసి కట్టుగా పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు, జిల్లాలో ఉత్తమ పనితీరు కనభరిచిన డి.ఎస్.పి శ్రీ.కె.సైదులు, కొల్చారం ఎస్.ఐ శ్రీ.గౌస్ ,బి మల్లప్ప %ూూ×% తూప్రాన్ ,ఎస్.రవీందర్ హెడ్ కానిస్టేబుల్ అల్లాదుర్గ్ ,య.అశోక్ %ూ=ా×% హెడ్ క్వాటర్ , యం.డి.షాహెద్ ఆలీ %ూ=ఎజ% హెడ్ క్వాటర్ , యం.డి. ఫసియుద్దీన్ %ూ=ఎజ% హెడ్ క్వాటర్ ఎస్.పి.డా.శ్రీ.బి.బాలస్వామి చేతుల మీదుగా సేవా పతకాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి.తో పాటు, జిల్లా మెదక్ శ్రీ.డా.రాజేష్ , ఎస్.బి. సి.ఐ.శ్రీ.సందీప్ రెడ్డి , ఆర్.ఐ శ్రీ.నాగేశ్వర్ రావ్ , సి.ఐ లు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది, ఎస్.బి. సిబ్బంది, డి.సి.ఆర్.బి. సిబ్బంది మరియు ఐ.టి. కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**- హైదరాబాద్ సంక్షేమ మండలి చైర్మన్ పులి అమృత్ గౌడ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** విద్యార్థి అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ పులి అమృత్ గౌడ్ అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మదీనగూడలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి సభ్యులు మొదట తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పులి అమృత్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమం లో అమృత్ గౌడ్ తో పాటు హైదరాబాద్ సంక్షేమ మండలి సభ్యులు, షేక్ భాజీ, బి.నరేష్, ముస్తఫా, శ్రీను, రత్నం రెడ్డి, నర్సింహులు, పులి అశోక్ గౌడ్, షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటి స్థాయిలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో న్యూరో సర్జరీ సేవలు





**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా జిజిహెచ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ ఈ ఆస్పత్రిలో రెండు నెలల క్రితం న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇది వరకు తెలంగాణలో హైదరాబాద్,వరంగల్ లో మాత్రమే న్యూరో శస్త్ర చికిత్సలను నిర్వహించేవారని ఇప్పుడు మన నిజామాబాదులో కూడా ఈ సేవలను అందిస్తున్నామని తెలిపారు. గత రెండు నెలల నుండి దాదాపు 20 మందికి ఈ న్యూరో శస్త్ర చికిత్సలను, డాక్టర్ వెంకట రమణారెడ్డి , డాక్టర్ మరియం శస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో జరిపించడం జరిగిందని ఇందులో ఇద్దరి చిన్నారులకు న్యూరో శస్త్ర చికిత్సను జరిపించామని, మన జిల్లాలో వారికే కాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి సరియైన ఆధారాలు లేకపోయినా కూడా వారికి శాస్త్ర చికిత్సలను చేయించడం జరిగిందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న కొంతమంది పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ సేవలు బాగున్నాయని, ఈ శస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రి లో సుమారు 3 నుండి 7 లక్షల రూపాయల ఖర్చు తో కూడుకున్న వైద్యాన్ని మాకు ఇక్కడ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా నిర్వహించిన సూపరింటెండెంట్ మేడం కి, ఇతర వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ చాలా హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న ఊరువాడ



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న ధర్పల్లి ఎమ్మార్వో మాలతి ఎమ్మార్వో కార్యాలయంలో జయశంకర్, తెలంగాణ తల్లి ఫోటోలకు ముందుగా కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి కరెక్టు 8:30



గంటలకు జెండా ఆవిష్కరణ చేసి సిబ్బందితో కలిసి పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకున్నారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్ల సారిక హనుమంత్ రెడ్డి, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు నల్ల హనుమంత్ రెడ్డి ఎంపీడీవో బాలకృష్ణ, ఐకెపి మహిళా అధ్యక్షురాలు లావణ్య, కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ మజీద్, ఏపిఎం సునీత, ఎంపీటీసీ పెండ గంగాధర్, నాగరాజ్, మహిళా సంఘాల అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ శీను, విష్ణు తదితరులు పాల్గొన్నారు.ధర్పల్లి గ్రామపంచాయతీలో జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ. జూన్ 2న రాష్ట్రం ఏర్పడ్డది కాబట్టి ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర వచ్చిందని సంతోషంగా ఆరోజు పండుగను గా నిర్వహించుకుంటున్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు నీళ్లు నిధులు నియామకాలు అంటూ నడిచిన తెలంగాణ రాష్ట్రం అనుకునేది సాధించుకొని చాలా ఆనందంగా ఉందన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నుంచి తెలంగాణ పండుగను ఘనంగా జరుపుకోవాలని జాతీయ గీతాన్ని ఆవిష్కరించుకున్నారు జాతీయ గుర్తును లోగోను మార్చి చేస్తే ప్రజల నుంచి ప్రజా పార్టీల నుంచి వ్యతిరేకత వస్తుందేమో అని ఇంకా సుదీర్ఘంగా ఆలోచించి చేస్తామని అన్నారు. ప్రజల కోరికనే ప్రభుత్వాలు అమర పరుస్తాయి ప్రజా వ్యతిరేక ఏ కార్యక్రమాలు చేసినా అవి చెల్లవని ఇకనుంచి ప్రజలకు సౌకర్యార్థం ప్రతి పని ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, సెక్రెటరీ సైఫుద్దీన్, రాజేందర్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# ఏఆర్ మహిళా కానిస్టేబుల్ తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య.?



**అమరావతి(ప్రశ్న న్యూస్)** ఎపిలో ఆదివారం దారుణం చోటుచేసుకుంది. ఓ ఎఆర్ మహిళా కానిస్టేబుల్ తుపా కీతో కాల్చుకుని ఆత్మహత్య కు పాల్పడింది. ఎపిలోని అన్నమయ్య జిల్లా రాయచోటీలోని ఎస్పి కార్యాలయంలో ఎఆర్ మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన వేదవతి (22) ఎస్పి కార్యాలయంలోని సెక్యూరిటీ గార్డ్ రూమ్‌లో తన వద్దనున్న సర్వీస్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం మేర కు ఘటనా స్థలాన్ని పోలీసు అధికారులు సందర్శించారు. కుటుంబసభ్యులకు సమా చారమందించి, పోస్టుమా ర్టం నిమిత్తం వేదవతి మృతదేహాన్ని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియ వలసి ఉంది.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో భాగమై తన వైద్య వృత్తిని కూడా లెక్క చేయకుండా.రాష్ట్ర సాధనకై అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ, ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా.అరవై ఏళ్ల కల సాకారం కావడంలో తన వంతు కృషి చేసి తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రాజకీయంగా అవమానాలు ఎదుర్కొని. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో భాగమై 2018స్థానిక ఎన్నికల్లోఎంఎల్ఏ గా ఓడిపోయిన కానీ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటు. పార్టీని బలోపేతం చేసి, నిజామాబాద్ జిల్లా ప్రజల తరఫున పోరాడిన కృషికి ఫలితంగా 2023 లో నిజామాబాద్ జిల్లా రూరల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి బాటలో ధర్పల్లి మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, హొన్నజీపేట మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, హొన్నాజి పేట్ సొసైటీ చైర్మన్ జనార్ధన్, అందరూ నడుస్తామని మా ఊరు అభివృద్ధి కొరకు పని చేస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ తొలి దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ చిన్న బాలరాజ్, హొన్నజీ పేట్ మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, నరసయ్య, హొన్నాజిపేట్ సొసైటీ చైర్మన్ జనార్ధన్, సురేందర్ గౌడ్, పుప్పాల సుభాష్, జెసిబి సీను, బోక్కల బాలయ్య, పోతరాజు, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

- మలిదశ ఉద్యమకారులందరికీ పాదాభివందనం

: ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

- జెండా ఎగరవేసిన ఎంపీపీ




**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** కొత్తూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీపీ పెన్నింటికీ మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో రాజేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి పాల్గొని అమరవీరులను స్మరించుకొని రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగంతో ఏర్పడిన తెలంగాణ, ప్రత్యేక రాష్ట్ర కలను నెరవేర్చుకున్న రోజని అమరవీరులందరినీ స్మరించుకొని నివాళులర్పిద్దామని అన్నారు. తొలి దశ, మలిదశ ఉద్యమకారులు అందరికీ పాదాభివందనాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఉద్యోగులు, కళాకారులు, నాయకులు, ప్రజలందరూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణ అని, తెలంగాణ సాధనకై పోరాడిన ప్రతి ఒక్కరికి మనం కృతజ్ఞులమై ఉండాలని ఆయన అన్నారు

## ఉద్యమ కళాలకు అభివందనం

- ఉద్యమ సమయంలో మీ సేవలు మరిచిపోలేం

: ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** కొత్తూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో జరిగినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమ కాలంలో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు భవాని వేణుగోపాల్, హరి జీవన్, నూరుద్దీన్, రమేష్ లను ఎంపీపీ పెండింటి మధుసూదన్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. ఉద్యమ కాలంలో మీరు చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేము అని ఉద్యమం ఉవ్వెత్తున జరగడానికి జరుగుతున్న ఉద్యమం ప్రజల వద్దకు తీసుకెళ్లిన అనుసంధానకర్తలు మీరని గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో పనిచేసిన ప్రతి ఒక్క పాత్రికేయ సోదరునికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.

## ఫర్నిచర్ షాప్ లో అగ్నిప్రమాదం

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** పట్టణంలోని జేబీ ఫర్నిచర్ షాప్ లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం నెలకొని ఫర్నిచర్ అడ్మిట్ కి ఆహుతై బూడిద పాలవడంతో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు 5 లక్షల విలువగల ఫర్నిచర్ కాలిపోయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి ప్రమాదం చాలా దురదృష్టకరమని నిర్వాహకులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాకుండా అడ్డుకుంటున్నది కేసిఆరే : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**- తెలంగాణ ప్రజలకు మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి రాష్ట్రఆవిర్భావ శుభాకాంక్షలు**

- సోనియా తెలంగాణ దేవత. దశాబ్దాల తెలంగాణ ఆకాంక్షను నిజం చేసింది
- హరీష్ రావు అమెరికా వెళ్లి టెలిఫోన్ ట్యాపింగ్ నిందితుడు ఇంటలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును కలిసి వచ్చిండు
- మే 26న అమెరికా వెళ్లి నిన్న 1 జూన్ న తిరిగి వచ్చిండు
- ప్రభాకర్ రావు ఇండియాకు రాకుండా చూసేందుకు కేసిఆర్ శతవిధాల ప్రయత్నిస్తున్నడు
- ప్రభాకర్ రావు వస్తే కేసిఆర్ కుటుంబానికి జైలు శిక్ష తప్పదు
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల విషయంలో పాకిస్థాన్ అలీజిన్నాలాగే కేసిఆర్ వ్యవహారశైలి ఉంది
- దేశ చరిత్రలో, ప్రపంచ చరిత్రలో రాబోయే కాలంలో మరెవ్వరూ చేయని నీచమైన పని ఫోన్ ట్యాపింగ్
- ప్రభాకర్ రావు, రాధాకృష్ణరావు, ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్నలాంటి రౌడీ గ్యాంగులను పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిండు
- కేసిఆర్ ఫాంహౌజులో వ్యవసాయం చేసుకుంటుండనుకున్నం కానీ.. ఫోన్ ట్యాంపింగ్ వంటి దుర్మార్గమైన పనిచేస్తుండని తెలియదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసిఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి తప్పించుకునేందుకు గజకర్ణ, గోకర్ణ విద్యలన్నీ వాడుతున్నడని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. అల్లుడు హరీష్ ను అమెరికాకు పంపి టెలిఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావును ఇండియాకు రాకుండా అడ్డుకుంటున్నడని మొన్న మే 26 తారీఖునాడు హరీష్ రావు ఫ్లైట్ నెం ఈకే-525 సమయం ఉదయం గం. 4.35 నిమిషాలకు ఎమిరేట్ విమానంలో వెళ్లి నిన్న 1 జూన్ తారీఖునాడు వయా ముంబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావును ఇండియాకు తీసుకొచ్చేందుకు రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వడం కోసం నెల క్రింద సీబీఐకీ లేఖ కూడా రాసింది. రెడ్ కార్నర్ నోటీసు రాగానే ఆయన తప్పకుండా ఇండియాకు రావల్సిందే పోలీసులకు ఆ దుర్మార్గాలన్నీ చెప్పాల్సిందే. ప్రభాకర్ రావు, కేసిఆర్, కేటీఆర్ జైలుకు పోవల్సిందే. కేసిఆర్ పెద్దరికంతో వ్యవహరించి ప్రభాకర్ రావును రమ్మని లొంగిపోవాలని చెప్పాల్సింది పోయి రావద్దని చెప్పడం దారుణం అన్నారు.మొన్న అమెరికాకు పోతే కేసిఆర్ దిగిపోతే పీడ విరగడయ్యిందని అక్కడి తెలంగాణ ప్రజలు సంతోష పడుతున్నరు. వారు ఎవ్వరికి అపాయింట్ మెంట్లు ఇచ్చిన పాపాన పోలేదు. మేం అందరిని కలుస్తున్నం. అన్నీవర్గాల ప్రజలకు కలిసే అవకాశం ఇస్తున్నం. బ్రిటీషువాళ్లు భారతదేశానికి 15 ఆగస్టు న స్వాతంత్ర్యం ఇస్తున్నమని చెప్పగానే పాకిస్థాన్ నాయకుడు మహ్మద్ అలీ జిన్నా ఒక రోజు ముందే 14 ఆగష్టునే పాకిస్థాన్ స్వాతంత్రోత్సవాలు జరుపుకున్నట్టు కేసిఆర్ దశాబ్ధి ఉత్సవాలు యేడాది కింద మొదలు పెట్టిండు, జూన్ 2 కి ఒక రోజు ముందే నిన్న ఆవిర్భావ వేడుకలు జరిపిండు. అధికారం పోగానే కేసిఆర్ ఆగమామగమైన్నడు. కేసిఆర్ గంటన్నర ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పాలన చూస్తే దుఃఖం వచ్చేలా ఉందంటున్నడు. ఆయన మాటలు చూస్తే గమ్మతి అనిపిస్తుంది. ఎందుకు దుఃఖం వస్తది ఆయనకు సీఎం సీటు పోయిందనా.? బిడ్డకు బెయిల్ వస్తలేదనా.? కొడుకు అల్లుడు ట్యాపింగ్ కేసులో ఇరుక్కుంటడనా.? ఎందుకు దుఃఖం వస్తుందో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయన బాధంతా అధికారం పోయిందనే తప్పా తెలంగాణ మీద కేసిఆర్ కు ఏనాడు ప్రేమలేదు.చేప పిల్లలు, గొర్రెల పంపిణీని కాంగ్రెస్ వాళ్లు అపహాస్యం చేసింర్రని అబద్ధాలు మాట్లాడుతున్నడు. మేం పంపిణీని అపహాస్యం చేయలే మాజీ ఎండీ రాంచందర్ నాయక్, ఆనాటి పశుసంవర్ధక శాఖ మంత్రి ఓఎస్డీ కళ్యాణ్ లతో కలిసి మీరు దోచుకున్న 700 కోట్ల దోపిడిని మేం వద్దన్నాం. మాది అపహాస్యం కాదు. అవినీతిని అడ్డుకోడం. ప్రజల సొమ్ముకు కాపాలదారులుగా ఉండటమే మా విధానం. కేసిఆర్ మాటలు చూస్తుంటే నేను మొదలు పెట్టినంకనే తెలంగాణ ఉద్యమం స్టార్ట్ అయ్యిందన్నట్టు మాట్లాడుతున్నడు. 1969 ఉద్యమకారులు ఓ నలుగురైదుగురు ఉండే అంటడు చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపుజీ, జయశంకర్ వీళ్లంత ఆనాడు ఉద్యమం చేయలేదా.? 1999 లోనే మేం 40 మంది ఎమ్మెల్యేలం ప్రణబ్ ముఖర్జీ కమిటీని కలిసి తెలంగాణ ఏర్పాటు చేయాలని ఉద్యమించినం. కేసిఆర్ మాత్రం చావడమా తెలంగాణ రావడమా అంటూ అమాయకులను రెచ్చగొట్టి ప్రాణాలు తీసిండు. లేదంటే పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టే దొరకకపోవడం ఏంటని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాకు పోగానే దీక్ష విరమిస్తే ఉస్మానియ యూనివర్సిటీ విద్యార్థులు దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తే ఐవీ ఫ్లూయిడ్స్ తో, ఉప్మాలు తినుకుంటూ నిమ్స్ హాస్పిటల్ లో నకిలీ దీక్ష చేసిన మకిలి ఉద్యమకారుడు కేసిఆర్. మంత్రిపదవి రాలేదని ఉద్యమం పేరుతో బాబును బ్లాక్ మెయిల్ చేయాలనే ఉద్యమం మొదలు పెట్టిండు తప్ప ఆయనకు తెలంగాణమీద ఏనాడు ప్రేమలేదు.కేసిఆర్ ఉద్యమం పేరుతో లంచ్ కి లక్ష ప్రోగ్రం పెట్టి వసూల్లకు పాల్పడ్డాడని మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్, బైఎలక్షన్, కలెక్షన్ విధానంలో సీమాంధ్ర వ్యాపారుల నుంచి కోట్లు దోచుకున్నడు. సోనియాగాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని అసెంబ్లీలో చెప్పిండు. కుటుంబసభ్యులను తీసుకుపోయి సోనియమ్మ కాళ్లు మొక్కిన వ్యక్తి ఇప్పుడు అదే తల్లిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నడని ఆయన మండిపడ్డారు. దళితులను సీఎం చేస్తానని లేదంటే మెడ నరుక్కుంటనన్నడు కానీ ఏం జరిగింది యావత్ తెలంగాణ సమాజం మొత్తం తెలుసు. ఈ జూన్ నాలుగో తారీఖు తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ఎవరు



ఉండరు. ఆయన జైలుకు పోవడం ఖాయం. ఎస్ఎల్ బీసీ సొరంగం పనులను కుర్చీ వేసుకొని కూర్చుండి కడతా అన్నడు. పదేండ్లలో పదికిలోమీటర్లు కూడ తవ్వలేదు. కానీ వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిండు. కానీ ఏం జరిగింది. మూడెండ్లకే ముప్పై దిక్కుల నెర్రెలుబాసింది. అయినా మేం పంతాలకు పోకుండా నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ సూచనలతో ముందుకు పోతున్నాం. కేసిఆర్ లక్ష రుణమాఫీని ఆరుదఫాలుగా చేసిండు వందల ఎకరాలున్న మైంహోం రామేశ్వర్ రావు, మల్లారెడ్డి వంటి బడా వ్యాపారులకు రైతుబంధు ఇచ్చిండు. పేదవాడు దవాఖానకు పోతే ట్రీట్మెంట్ దొరకని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చిండు. మల్లారెడ్డి, పల్లారాజేశ్వర్ రెడ్డికి వందల ఎకరాలు భూములు ఇచ్చిండు. వాళ్ల కాలేజిల్లో ఒక్కో ఇంజనీరింగ్ సీటుకు 10 లక్షలకు పైగా డొనేషన్ తీసుకుంటున్నరని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన రైతురుణమాఫీని కొనసాగిస్తున్నం. కేసిఆర్ ప్రభుత్వం పోగానే రాక్షస పాలన పోయిందని ప్రజలు సంతోషంగా ఉన్నరు. ఉద్యోగులకు ఏనాడు ఒకటో తారీఖు తేదిన జీతాలు ఇవ్వలేదు. మేం గత మూడు నెలల నుంచి ఒకటో తారీఖునే జీతాలు వేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 25 వేలకోట్ల రూపాయల అప్పులను కట్టినం. కేసిఆర్ మా నల్గొండ జిల్లా రైతులను నిండా ముంచిండు. పాలమూరు, శివన్నగూడెం ప్రాజెక్టు పనులు ఇంచుకూడ ముందుకు సాగలేదు.

## ఉద్యమ కళాలను విస్మరించారు

- కొందరికి ఆహ్వానం మరికొందరికి అవమానం
- ఏ ప్రాతిపదికన ఉద్యమకారులను గుర్తించారు
- ఉద్యమ కాలంలో పాల్గొన్న నిజమైన పాత్రికేయులు ఉద్యమకారులకు తెలియదా
- గత ప్రభుత్వం విస్మరించింది, ఈ ప్రభుత్వం అవమానించింది
- పాత్రికేయులు అయ్యుండి కూడా రోజంతా పోలీస్ స్టేషన్లో ఉన్న రోజులు గుర్తు లేవా

**షాద్ నగర్ (ప్రజా ప్రశ్న)** గత ప్రభుత్వం ఉద్యమకారులను, ఉద్యమ సమయంలో పాల్గొన్న పాత్రికేయులను విస్మరిస్తే, ప్రస్తుత ప్రభుత్వం వారిని అవమానపరిచిందని సీనియర్ పాత్రికేయులు అసహనం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన ఉద్యమ నాయకులను ఎంపిక చేశారు తెలపాలని ప్రశ్నించారు. ఉద్యమ కాలంలో మీతో పాటు పాల్గొన్న నిజమైన పాత్రికేయులు ఎవరో మీకు తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఒకే తీరున పోతున్నాయని రెండిటికి ఎటువంటి తేడా లేదని సీనియర్ పాత్రికేయులు మండిపడ్డారు. కొందరికి ఆహ్వానం ఇచ్చి మరికొందరిని అవమానపరిచారని ఇటువంటి చర్యలు సహించే జాలవని అన్నారు. పాత్రికేయులు అయ్యుండి కూడా రోజంతా పోలీస్ స్టేషన్లో కూర్చున్న రోజులు మర్చిపోయారా అని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు సబబు కావని ప్రభుత్వం ఇకనైనా నిజమైన ఉద్యమకారులను ఉద్యమ కాలంలో పనిచేసిన పాత్రికేయులను గుర్తించాలని కోరారు

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: ఏఈఓ. వాహిణీ**




**మాడుగుల( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి యం. వాహిణి కలకొండ క్లస్టర్ మాడుగుల మండలం రైతు వేదికలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఉందని అన్నారు. రైతులకు అనుకూలంగా విత్తనాలు, ఫర్టిలైజర్ అందుబాటులో ఉన్నాయని అలాగే రైతులకు పంటలపై అవసరమైన మేరకు సమాచారం అందిచేందుకు రైతువేదికలలో సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాధిరెడ్డి, టీచర్ నర్సింహ. సెక్రటరీ రవీందర్, రైతులు రామక్రిష్ణ, యాదయ్య, క్రిష్ణ, రాజు తదిదరులు పాల్గోన్నారు

## ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్యే

- ఉద్యమకారులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తాం
- తొలిదశ, మలిదశ ఉద్యమకారులందరికి వందనాలు



**షాద్ నగర్ ( ప్రశ్న న్యూస్)** షాద్నగర్ నియోజకవర్గం లోని తొలి దశ, మలిదశ ఉద్యమకారులను గుర్తించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తమ ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా ఉండే ప్రభుత్వమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పును తాము చేయబోమని ఉద్యమకారులు అందరికీ సముచిత గౌరవం ఇస్తామని తెలిపారు.



నియోజకవర్గంలోని ఉద్యమకారులందరినీ గుర్తించి వారిపై ఉన్న కేసులను ఎత్తివేసే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యమకారులను సన్మానించుకోవడం మన కర్తవ్యం అని వారు చేసిన కృషి మాటల్లో చెప్పలేనిదని కొనియాడారు. ప్రభుత్వం తమని గుర్తించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు.

## కవిరాత్న అమీనా కలందరు కి ఘన సన్మానం



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ వారు సిటి సెంటర్ కలాభారతిలో నిర్వహించిన కవిసమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేసినందుకు కవిరత్నా అమీనా కలందర్ కు ఆదివారం ఘనంగా సన్మానించారు. వాల్మీకి సంస్థ ప్రధాన కార్యదర్శి రాజ గోపాలం, ట్యాగలైన్ కింగ్ ఆలపాటి కళారత్న బిక్కి కృష్ణా లా చేతుల మీదుగా కవిరత్నా అమీనా కలందర్ ను సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కవులు, కవయిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, సోమవారం 3, జూన్ 2024

## ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు
## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి




నాచారం (ప్రశ్న న్యూస్) తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా అధ్యక్షులు గణేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దయానంద్ ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ లో అవతరణ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం




జరిగింది. 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 10 కిలోల భారీ కేకులు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బెతి సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డినాదం చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గాజుల సురేందర్ గౌడ్ ఉప్పల అసెంబ్లీ అధికార ప్రతినిధి ఎం లక్ష్మణ్ గౌడ్ సీనియర్ ఉప్పల అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్ సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి డివిజన్ యువమోర్చా అధ్యక్షులు వి రాంబాబు మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రకళ స్టేట్ ఐటీ సెల్ కన్వీనర్ పవన్ కుమార్ సీనియర్ నాయకులు సహదేవ్ గౌడ్, హరి నాయక్, రమేష్ చౌదరి, లక్ష్మీనారాయణ గౌడ్, ఎం జనార్ధన్, శ్రీకాంత్ గంగపుత్ర, వివేక్ , వెంకటేష్ యాదవ్ రత్నపురం వెంకటేష్ మల్లేష్ వంశ రాజు ,కే విద్యాసాగర్ రాజేష్ వంశ రాజు ఏనుగు సీతారాం రెడ్డి మహిళా నాయకురాలు కాసుల రమాదేవి మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### - మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలలోని అధికారులకు తెలంగాణ ఆవిర్భావ ఆవశ్యకతను వివరిస్తూ అధికారులకు జెండా ప్రాముఖ్యతను తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగాల గురించి వివరించాలని అధికారులకు మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి ఘనంగా నిర్వహించాలని సూచించారు. మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ చేసి దాని ప్రాముఖ్యతను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో రవీందర్, ఎమ్మార్వో రాజయ్య, సూపరిండెంట్ గిరి ,ఆర్ఐ రాజిరెడ్డి ,ఆర్ ఐ త్రివేణి, ఆర్ డి ఓ ఆఫీస్ కార్యాలయం సిబ్బంది ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం సిబ్బంది వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిల్ ప్రసాదు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ జెండా ఆవిష్కరణ.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని కాలేజీ గ్రౌండ్ దగ్గరలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరణ జెండాను తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరులైన అమరవీరులకు నివాళులర్పించుకుంటూ వారి త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్ని పార్టీల ఐక్యతతో పోరాట ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ భూమిక పోషించడంతో రాష్ట్రం చిందించింది. ఈ రాష్ట్ర ఆవిర్భావంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందిచ్చడానికి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టాం కట్టారు ఆర్థికంగా లోబడ్జెట్ లో ఉన్న ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు ఎమ్మెల్యేలు అహర్నిశలు కష్టపడుతున్నారు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నాము మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాదు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి, ఎంపీపీ కొండ శంకర్, పెంద్రు సురేష్ రెడ్డి నూకల బానయ్య, కొత్త శ్రీనివాస్, ఒ డ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, బూడిద శంకర్, రామ్ రాజశేఖర్, కుడుదుల వెంకన్న సురేందర్ రెడ్డి , మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్ , వేల్పుల రాజు, బండారి ప్రసాద్, మోహన్, జమీల్, అజీమ్ ఖాన్, రవితేజ, తోకల మల్లేష్, , గుండ పాపారావు, వి కే రవి నక్క శంకర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు



బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%--29801040, 98485 40371





### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.



**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

# రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది



రెడ్ వైన్ తాగడం వల్ల ఎన్నో అనారోగ్యాలను దూరం పెట్టవచ్చని శాస్త్రీయంగా నిరూపణ అయింది. రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది రెడ్ వైన్లో ఆల్కహాల్ కలిపినదే కాదు, ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ కూడా ఉంటుంది. ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఈ విషయాన్ని సైన్స్ నిర్ధారించింది. అధ్యయనాల ప్రకారం స్త్రీలు, పురుషులు మితంగా రెడ్ వైన్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చు. ఈ పానీయంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయి.

## మధుమేహుల కోసం

డయాబెటిస్ ఉన్నవారు రెడ్ వైన్ తాగవచ్చా లేదా అనే సందేహం వారిలో ఉంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ఆల్కహాల్ లేని రెడ్ వైన్ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు ఎంతో మంచిది. రెడ్ వైన్ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి సహాయపడుతుంది. రెడ్ వైన్ తాగాక 24 గంటల వరకు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచగలుగుతుంది. అందుకే మితంగా డయాబెటిక్ రోగులు రెడ్ వైన్ తాగడం వల్ల మంచే జరుగుతుంది.

## జ్ఞాపక శక్తికి

రెడ్ వైన్లో పాలీఫెనాల్స్ ఉంటాయి. ముఖ్యంగా రెస్వరాట్రాల్ అనే పాలీఫెనాల్ అధికంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సరిగా నిద్రపోకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఆ శక్తిని తగ్గకుండా కాపాడుతుంది రెడ్ వైన్. అభ్యాస సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

## క్యాన్సర్‌కు చెక్

రెడ్ వైన్ తాగడం వల్ల శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించవచ్చు. ముఖ్యంగా రొమ్ము, అన్నవాహిక క్యాన్సర్‌ను తగ్గించే సామర్థ్యం రెడ్ వైన్‌లో ఉన్నట్టు శాస్త్రీయంగా నిరూపణ అయింది.

## గుండె కోసం

రెడ్ వైన్‌లో ఉత్తమమైన పాలీఫెనాల్స్ ఉంటాయని ముందే చెప్పుకున్నాం. అవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి కొలెస్ట్రాల్ ను బయటకు పంపేందుకు ప్రయత్నిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు రెడ్ వైన్ ఎంతో సహాయపడుతుంది.

## కళ్ళకు

రెడ్ వైన్‌లో ఉండే రెస్వరాట్రాల్ కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వయసు సంబంధంగా వచ్చే చూపు క్షీణత, మధుమేహం వల్ల కలిగే డయాబెటిక్ రెటినోపతి వంటి కంటి సంబంధిత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

## దంతాల ఆరోగ్యానికి

రెడ్ వైన్ తాగడం వల్ల నోటిలో హానికరమైన బ్యాక్టీరియా కూడా బయటికి పోతుంది. ఆ బాక్టీరియా నోట్లో ఉంటే దంత క్షయం, చిగుళ్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి రెడ్ వైన్ తాగడం వల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. ఆ ల్కహాల్ కలిపిన రెడ్ వైన్ తాగడం వల్ల ఇన్ని ప్రయోజనాలు కలిగే అ వ కా శ ం తక్కువ. కాబట్ట ఎ ా ఎ ఆల్కహాలిక్ రెడ్ వైన్ ఎంచుకుని తాగడం ఉత్తమం.

**గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు 'ఏబీపీ దేశం', 'ఏబీపీ నెట్‌వర్క్' ఎటువంటి బాధ్యత వహించవని గమనించగలరు.

# మెదడుకు హాని చేసే ఆహారాలు ఇవే

## - వీటికి దూరంగా ఉండండి



మెదడు శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో ఒకటి. నిద్ర, తిండి దగ్గర నుంచి ఎప్పుడు ఏం చేయాలనేది నిర్ణయించేది మెదడు. అన్ని వ్యవస్థలు బాగా పని చేయడంలో సహాయపడటమే కాకుండా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ఇతర అవయవాలు తమ విధులను చక్కగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అందుకే మెదడు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకోసం పోషకాహారం తీసుకోవాలి. మనం తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారాలు మెదడు ఆరోగ్యంపై అద్భుతమైన ప్రభావాన్ని చూపిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు మెదడు కణజాలాన్ని నిర్మించడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. పోషకాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మెదడు చురుకుగా ఉంచే ఆహారం తీసుకోకపోతే డీమెన్షియా, అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల మందిపై చిత్త వైకల్యం ప్రభావం చూపే ప్రమాదముందని ఒక నివేదికలు వెల్లడించాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే మీ మెదడుని మీరే ప్రమాదంలోకి నెట్టుకున్న వాళ్ళవుతారు. అలాగే తరచూ ఈ పదార్థాలు తీసుకుంటే మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది.

## మెదడుకి ఉత్తమమైన ఆహారాలు

### బెర్రీలు

బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు శక్తిని పెంచుతాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్ బెర్రీస్ వంటి బెర్రీ పండ్లు సలాడ్, లేదా అల్పాహారం కోసం స్మూతీస్ లో తీసుకోవచ్చు. ముదురు రంగు పండ్లలో ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంటని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు పనితీరుని వేగవంతం చేస్తాయి.

### గుడ్లు

ప్రోటీన్స్ కి గుడ్లు పవర్ హౌస్ లాంటివి. రుచికరంగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొలిన్, లూటిన్ వంటి పోషకాలతో నిండిన గుడ్లు మెదడు పనితీరుకి మద్దతునిస్తాయి. ఏకాగ్రత పెంచుకునేందుకు రోజుకొక గుడ్డు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### కొవ్వు చేపలు

సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆలోచనా శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అభిజ్ఞా క్షీణతని నెమ్మదించేలా చేస్తుంది. మెదడు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొవ్వు ఆమ్లాలు పొందటం కోసం ఆహారంలో చేపలు చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

### నట్స్

ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో ముందుండేవి నట్స్. రోజువారీ ఆహారంలో నట్స్ చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వాల్ నట్స్ మెదడుకి సూపర్ ఫుడ్. ఇతర గింజలలో లేని వివిధ రకాల పాలీఫెనొలిక్ సమ్మేళనాలు ఇందులో లభిస్తాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఇవి రెండు బలమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలని కలిగి ఉంటాయి. వాల్ నట్స్ తినడం వల్ల మతిమరుపు, అభిజ్ఞా క్షీణత వంటి సమస్యల నుంచి బయటపడొచ్చు.

### చక్కెర

చక్కెర, సోడా, ఎనర్జీ డ్రింక్స్, పండ్ల రసాలు మెదడుకి మాత్రమే కాదు సాధారణ ఆరోగ్యానికి కూడా హాని చేస్తాయి. చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బరువు పెరుగుతారు. చక్కెర పానీయాలు అధికంగా తీసుకోవడం వల్ల అల్జీమర్స్, చిత్త వైకల్యం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### ప్రాసెస్ చేసిన ఆహారాలు

చిప్స్, స్వీట్లు, ఇన్స్టంట్ నూడుల్స్, సాస్, రెడీ మేడ్ మీల్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు మొత్తం ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. వీటిలో కెలరీలు ఎక్కువగా ఉంటాయి. పోషకాలు తక్కువ. మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

### మద్యం

ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లు మెదడు పనితీరుకి ఆటంకం కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా మద్యపానం చేయడం వల్ల జీవక్రియలో మార్పులు సంభవిస్తాయి. మెదడుని దెబ్బతీస్తుంది.

# పది నిమిషాల్లోనే నోరూరించే చాకోచిప్ కుకీస్

నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు – చాకో చిప్స్ 100 గ్రా – వెన్న 1/2 కప్పు – పొడి చేసిన చక్కెర 1 కప్పు – మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..**

ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో-చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్-స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో-చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.



# బరువు తగ్గే ప్లాన్ వేసుకుంటున్నారా? జాగ్రత్త, ఈ అపోహలు నమ్మొద్దు

**సోషల్ మీడియాలో టిప్స్ చూసి బరువు తగ్గే డైట్ ఫాలో అవుతున్నారా? అలా చేస్తే ప్రమాదంలో పడిపోతారు**

ఏ విషయం తెలుసుకోవాలనుకున్నా ఎక్కువ మంది ఫాలో అయ్యేది సోషల్ మీడియానే. ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల ప్రతిదీ సోషల్ మీడియాలో చూసి ఫాలో అయిపోతున్నారు. బరువు తగ్గాలనుకున్న వాళ్ళు కూడా ఇంటర్నెట్ లోనే మార్గాలు వెతుక్కుంటున్నారు. అయితే అవి కొంతమందికి ఉపయోగంగా ఉన్న మరికొంతమందికి మాత్రం తీవ్ర హాని కలిగిస్తాయి. ఎందుకంటే ప్రతీ ఒక్కరి శరీర విధానం ఒక్కోలా ఉంటుంది. వైద్యులు, పోషకాహార నిపుణులు, డైటీషియన్లు సలహా లేకుండా బరువు తగ్గడం కోసం డైట్ ఫాలో అయితే చిక్కుల్లో పడతారు. అందుకే ఏది నిజం, ఏది అపోహ అనే విషయం మీద స్పష్టమైన అవగాహన ఉండాలి. నిజానికి చాలా మంది తక్కువ కార్బ్ ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతారని అనుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ఫాలో అవుతున్న డైట్ కీటో. ఇది కూడ సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి వచ్చింది. అయితే తక్కువ కార్బ్ ఆహారాలు తినడం అనేది అందరికీ సరిపోదు. కొంతమందికి తక్కువ కార్బ్ ఆహారం దీర్ఘకాలంలో శరీరానికి శాశ్వత నష్టాన్ని కలిగించవచ్చు. అందుకే ధాన్యాలు, బీన్స్, చిక్కుళ్ళు, పాల ఉత్పత్తులు, మాంసం, పండ్లు, కూరగాయలు వంటి అన్ని ఆహార సమూహాలతో కూడిన ఆహారాన్ని తినాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తారు. వాస్తవం: బరువు తగ్గాలని అనుకున్నపుడు ఎక్కువ మంది చేసే పని కొన్ని ఆహారాలు తీసుకోకూడదని లిస్ట్ ప్రిపేర్ చేసుకుంటారు. అంతే కాదు డైట్ ఫాలో అవుతున్నప్పుడు శక్తి కోసం కాఫీ తాగమని సలహా ఇస్తారు. కాఫీ అనేది మెదడుకి మరింత చురుకుదనం కలిగించే ఒక పానీయం మాత్రమే. ఇది శరీరానికి ఎటువంటి పోషణ, శక్తి అందించదు. పైగా అతిగా కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరానికి ఇతర అనారోగ్య సమస్యలు తీసుకొచ్చి



పెడుతుంది. కెఫీన్ తీసుకోవడం వ్యసనంగా మారిపోతుంది. దీని వల్ల నిద్రలేమి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. వాస్తవం: డిటాక్స్ వల్ల కాసేపు రీఫ్రెష్ గా ఉంటారు కానీ శరీరంలోని ద్రవాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల డీహైడ్రేట్ కి గురి కావడం, మలబద్ధకం వంటి సమస్యలకు దారి తీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జీవక్రియ, కార్డియో వాస్కులర్ సమస్యలను క్లెన్సింగ్ లేదా డిటాక్స్ డైట్ పాటించడం వల్ల తగ్గించగలదని ఎటువంటి ఆధారాలు లేవు. వాస్తవం: కొన్ని మందుల కంపెనీలు తమ మార్కెట్ ను పెంచుకోవడం కోసం అలా చెప్తారు కానీ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారనేది పూర్తిగా అవాస్తవం అని నిపుణులు అంటున్నారు. సప్లిమెంట్స్ తీసుకుంటే బరువు అదుపులో ఉంటుందనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే బరువు తగ్గాలని అనుకున్నప్పుడు చేయాల్సిన మొదటి ఎ ్ ని వైద్యులను కలిసి సరైన డైట్ ఫాలో అవడం. సమతుల ఆహారం తీసుకుంటే తగినంత శారీరక శ్రమ కూడా ఉండటం చాలా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా బరువు తగ్గాలనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.

# పెరుగు కంటే మజ్జిగ తీసుకోవడం మంచిదా? ఆయుర్వేద శాస్త్రం ఏం చెబుతోంది?

**పెరుగు తింటే ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడమే ఉత్తమం.**

పాలు, పెరుగు లేకుండా అసలు ఉండలేరు కొంతమంది. పాల నుంచి పెరుగు దాని నుంచి మజ్జిగ వచ్చినప్పటికీ మూడింటి మధ్య తేడాలు చాలా ఉన్నాయి. అవి అందించే పోషకాలు కూడా భిన్నంగా ఉంటాయి. కానీ చాలా మంది మాత్రం పెరుగు కంటే మజ్జిగ తీసుకోమని సూచించడానికి కారణం ఏంటి అంటే.. ఈ మూడు శరీరంలో ప్రతి స్పందించే విధానంలోని మార్పులే అందుకు కారణమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది వేడిని తాకినప్పుడు పులియబెడుతుంది. అది కడుపులోకి వచ్చినపుడు కూడా పొట్టలోని వేడి ఆమ్లాలు కారణంగా పులియబెట్టడం జరుగుతుంది. దాని వల్ల పేగులు వేడెక్కుతాయి. కానీ పెరుగు నుంచి వచ్చిన మజ్జిగ మాత్రం శరీరాన్ని చల్లబరుస్తుందని అంటారు. మజ్జిగ అన్ని రకాల శరీరాలకు, సీజన్లకు అనుకూలంగా ఉంటుంది. అందుకే పెరుగు కంటే మజ్జిగ చాలా ఆరోగ్యకరమైనదని స్పష్టం చేశారు. పెరుగు కొవ్వు, బలాన్ని పెంచుతాయి. వాత అసమతుల్యతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగుని అందరూ తినలేరు. ఊబకాయం, కఫ రుగ్మతలు, రక్తస్రావం, వాపు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వాళ్ళు పెరుగుకి దూరంగా ఉండాలి. అంతే కాదు రాత్రిపూట పెరుగు తినకూడదని ఆయుర్వేద శాస్త్రం నొక్కి చెప్తుంది. ఎందుకంటే ఇది జలుబు, దగ్గు, సైనస్ లు ప్రేరేపిస్తుంది. ఒకవేళ రాత్రిపూట పెరుగు తినకుండా ఉండలేరని అనుకుంటే అందులో చిటికెడు మిరియాలు లేదా మెంతులు వేసుకుని తినడం అలవాటు చేసుకోవాలి. పెరుగుని వేడి చేయకూడదు. అందులోనీ మంచి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. కొంతమంది పెరుగుని వేడి చేసి మజ్జిగ చారు వంటివి తయారు చేస్తారు. అయితే అది తరచూ తింటున్న వారి శరీరం మాత్రమే తట్టుకోగలదు. చర్మ రుగ్మతలు, పిత్త అసమతుల్యత, తలనొప్పి, నిద్రలేమి, జీర్ణ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడం మంచిది. అయితే పెరుగుకి బదులు దాని నుంచి వచ్చే మజ్జిగ ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, పింక్ సాల్ట్, కొత్తిమీర వేసి తాగితే రుచి అద్భుతంగా



ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వ్యాధులను నయం చేస్తుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. వాపు, జీర్ణ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు ఆకలి లేకపోవడం, రక్తహీనత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. చలికాలంలో అయితే అజీర్ణం సమస్య రాకుండా నివారిస్తుంది. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల జీర్ణం కావడం సులభం. ఆకలిని ప్రేరేపించడానికి సహాయపడుతుంది. అదే పెరుగు తీసుకుంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సమస్యలు ఉంటే మజ్జిగ చక్కని ఎంపిక బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. బరువు పెరగాలంటే పెరుగు తగ్గాలంటే మజ్జిగ ఎంచుకోవాలి. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుంది. వేడికి దూరంగా ఉంచుతుంది.

# అరుణాచల్‌లో బీజేపీ హ్యాట్రిక్, సిక్కింలో అధికార పార్టీ ప్రభంజనం

కానున్నాయి. అయితే జూన్ 2 వ తేదీతోనే సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు గడువు ముగుస్తుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం ఆ రెండు రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాల ప్రక్రియను ఆదివారం నిర్వహించింది. ఈ ఫలితాల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలే ఆ రెండు రాష్ట్రాల్లో తమ అధికారాన్ని నిలబెట్టుకున్నాయి. హిమాలయ రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో బీజేపీ హ్యాట్రిక్ సాధించింది. అదే సమయంలో సిక్కింలో అధికారంలో ఉన్న ఎస్‌కేఎం పార్టీ మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంది. 60 స్థానాలు ఉన్న అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఎన్నికల పోలింగ్‌కు ముందే 10 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. అయితే ఆ 10 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం గమనార్హం. ఇక మిగిలిన 50 స్థానాలకు ఎన్నికలు జరగ్గా బీజేపీ ఏకంగా 46 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి మళ్లీ అధికారాన్ని సాధించింది. ఇక బీజేపీ మిత్రపక్షమైన కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ 5 స్థానాల్లో గెలిచింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ-ఎన్సీపీ 3 స్థానాల్లో గెలిచింది. పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ రెండు సీట్లు, కాంగ్రెస్ పార్టీ ఒక స్థానంలో, ముగ్గురు ఇండిపెండెంట్లు అరుణాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించారు. అరుణాచల్ ప్రదేశ్?లో విజయం సాధించడంపై స్పందించిన ప్రధాని మోదీ థ్యాంక్యూ అరుణాచల్ ప్రదేశ్ అని ట్వీట్ చేశారు. ఈ విజయంపై స్పందించిన అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ 10 ఏళ్ల అభివృద్ధిని చూసి ప్రజలు భారీ మద్దతు ప్రకటించారని తెలిపారు. అయితే ఏకగ్రీవం అయిన వారిలో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, డిప్యూటీ సీఎం చౌనా మెయిన్ ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో 82.7 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక సిక్కిం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విషయానికి వస్తే అధికారంలో ఉన్న సిక్కిం క్రాంతికారి మోర్చా-ఎస్‌కేఎం పార్టీ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించి తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంది. సిక్కింలో మొత్తం 32 స్థానాలు ఉండగా అధికార ఎస్‌కేఎం పార్టీ ఏకంగా 31 సీట్లలో జయకేతనం ఎగురవేసింది. ఇక ప్రతిపక్ష పార్టీ సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్-ఎస్‌డీఎఫ్ పార్టీ కేవలం ఒకే ఒక స్థానంలో విజయం సాధించింది. ఇక ఒకప్పుడు దేశంలో అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన సిక్కిం మాజీ ముఖ్యమంత్రి, ఎస్‌డీఎఫ్ అధినేత పవన్ కుమార్ చామ్లింగ్.. ఏకంగా రెండు స్థానాల్లో పరాజయాన్ని మూటగట్టుకున్నారు. సిక్కింలో 79 శాతం ఓటింగ్ నమోదైంది.

# కేజ్రీవాల్ సరెండర్

కోర్టు కీలక ఆదేశాలిచ్చింది. ఈడీ విజ్ఞప్తి మేరకు జూన్ 5వ తేదీ వరకూ కేజ్రీవాల్‌ని జ్యుడీషియల్ కస్టడీలో ఉంచేందుకు అనుమతినిచ్చింది. కేజ్రీవాల్ లొంగిపోయిన వెంటనే మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మీడియాతో కూడా మాట్లాడిన కేజ్రీవాల్ మోదీపై మరోసారి విమర్శలు గుప్పించారు. తాను నియంతృత్వానికి వ్యతిరేకంగా గొంతెత్తినందుకే మళ్లీ జైలుకెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఈ కేసులో పోలీసులు 500 ప్రదేశాల్లో రెయిడ్లు నిర్వహించినా ఒక్క పైసా కూడా రికవర్ చేయలేకపోయారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై కూడా స్పందించిన కేజ్రీవాల్ అవన్నీ అవాస్తవాలని అన్నారు. "రాజస్థాన్ లో 25 సీట్లు ఉండగా ఓ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 33 సీట్లు వస్తాయని అంచనా వేసింది. అయితే, అసలు ఫలితాలకు ఇంకా మూడు రోజులే సమయం ఉండగా ఫేక్ ఎగ్జిట్ పోల్స్ ఎందుకు వస్తున్నాయనేదే అసలు ప్రశ్న. దీని వెనక ఎన్నో వాదనలు ఉండగా బీజేపీ ఈవీఎమ్‌లను మానిప్యులేట్ చేయనుందనేది ప్రధాన వాదన" అని ఆయన అన్నారు. మే 20 వ తేదీన బెయిల్‌పై విడుదలయ్యారు కేజ్రీవాల్. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రచారం చేసుకునేందుకు అనుమతినివ్వాలని సుప్రీంకోర్టుని కోరారు. ఈ మేరకు కోర్టు అంగీకరించింది. జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని తేల్చి చెప్పింది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో పాటు బెయిల్ గడువు కూడా ముగియడం వల్ల ఆయన సరెండర్ అయ్యారు. ఇప్పటికే సుప్రీంకోర్టులో మరో పిటిషన్ పెండింగ్‌లో ఉంది. ఈడీ అరెస్ట్‌ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. రెగ్యులర్ బెయిల్ కోసమూ అర్జీ పెట్టుకున్నారు. జూన్ 5వ తేదీన దీనిపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు స్పష్టం చేసింది.

# వర్షంలోనే తెలంగాణ దశాబ్ది వేడుకలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన సంబురాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. గవర్నర్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు రాష్ట్రమంత్రులు, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఈ సమయంలో ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను వారు పరిశీలించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి కళాకారులు తరలివచ్చారు. వారు తెలంగాణ చరిత్ర, సంస్కృతిని చాటిచెప్పేలా 17 రకాల కళలను ప్రదర్శించారు. నేడు ఆవిష్కరించిన జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతానికి ఐదు వేల మంది ట్రైనీ పోలీసులతో నిర్వహించిన ఫ్లాగ్ వాక్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిక్కిరిపోయాయి. వేడుకలు జరుగుతున్న తరుణంలో వాన పడడంతో సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ఓ వైపు నగరంలో భారీగా వాన పడుతున్నా వేడుకలను చూసేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. దీంతో ట్యాంక్ బండ్ జనసంద్రంగా మారింది. ప్రేక్షకుల కోసం ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. కళాకారులు తెలంగాణ కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. సాయంత్రం 6:30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు మొదలయ్యాయి. కార్నివాల్, లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాల్స్ జనాలకు ఆకట్టుకున్నాయి. వానలో తడుస్తూ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. 8:50 నిమిషాల నుంచి పది నిమిషాల పాటు ట్యాంక్ బండ్ పై క్రాకర్స్ షో ప్రదర్శించారు. తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేశారు. వేడుకలకు వస్తున్న వారికోసం 80కి పైగా ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. రాత్రి 7.30 నిమిషాలకు లేజర్ షోను అద్భుతంగా నిర్వహించారు.

# గత పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించడం కోసమే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేశాం. 70 రోజుల్లోనే 30 వేల మంది యువతకు ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాం. గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చాం ఈ నెల 9న ప్రిలిమినరీ పరీక్ష జరగబోతోంది. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చాం. వయో పరిమితిని 44 నుంచి 46 ఏళ్లకు పెంచాం. ప్రభుత్వంలో ఖాళీలను భర్తీ చేయబోతున్నాం.

### పేదలకు 4,50,000 ఇళ్లు

తెలంగాణలో లక్షల మంది ప్రజలు సొంత ఇళ్ల కలలు నెరవేర్చేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మొదలుపెట్టాం. ఈ ఒక్క ఏడాదిలోనే రూ.22,500 కోట్లు కేటాయించాం. త్వరలో పేదల కోసం 4,50,000 ఇళ్లు కట్టించబోతున్నాం. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ఇస్తాం. ఇంటి స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వబోతున్నాం.

# వాహనదారులకు బ్యాడ్‌న్యూస్

సంఘం ఆదేశించింది. దీంతో ఎన్నికల్లో భాగంగా చివరి విడత పోలింగ్ జూన్ 1వ తేదీన ముగియడంతో టోల్ ధరల పెంపునకు అనుమతి ఇస్తూ ఎన్‌హెచ్‌ఏఐ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దేశవ్యాప్తంగా పెరిగిన టోల్ ఛార్జీలను నేటి అర్ధరాత్రి నుంచి వసూలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన టోల్ ఛార్జీలు జూన్ 3వ తేదీ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు అమలులో ఉంటాయని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది.

### పెరిగిన ఛార్జీలు ఇలా ఉన్నాయి..

నేషనల్ హైవేలపై కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5, ఇరువైపులా కలిపి రూ.10, చిన్నపాటి కమర్షియల్ వాహనాలు ఒక వైపు ప్రయాణానికి రూ.10, ఇరువైపులా కలిపి రూ.20, బస్సులు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.35, పెద్ద ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.35, ఇరువైపులా కలిపి రూ.50 వరకు పెంచారు. నెలవారీ పాస్ రూ.330 నుంచి రూ. 340కి పెరిగింది. హైదరాబాద్-విజయవాడ (65) జాతీయ రహదారిపై జీఎంఆర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కారు, జీపు, వ్యాన్, లైట్ మోటర్ వాహనంలో వెళ్లాలంటే పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్ ప్లాజాల్లో మొత్తంగా ఒకవైపు అయితే 335 రూపాయలు, రెండువైపులా అయితే 500 రూపాయలు టోల్ ఫీజు చెల్లించాల్సిందే.

# హైదరాబాద్‌తో ఏపీకి తెగిన బంధం

ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చినప్పటికీ రాజధాని పలానా అని చెప్పుకోవడానికి లేకుండా పోయింది.

# అధికారం లేకున్నా ప్రజల కోసం పని చేయాలి

ఉంటాయన కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని గులాబీ బాస్ పేర్కొన్నారు.

### స్ట్రీట్ ఫైట్ కాదు.. స్టేట్ ఫైట్

మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే కనీసం ఆపలేదు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్ ఫైట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు.

### మళ్లీ గెలిచేది బీఆర్‌ఎస్‌నే

25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్‌ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలుపెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్‌ఎస్ ఖతం అయితది అంటున్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తుంది. రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్‌ఎస్ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్‌ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణే ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్‌ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# మన ప్రత్యర్థులు దేనికైనా సమర్థులు

అందుకే వైసీపీ నేతలు, పోలింగ్ ఏజెంట్స్ కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి నేతలు కుట్రలకు తెరతీసినా, ధైర్యంగా పోరాడాలి కానీ సంయమనం కోల్పోవద్దని సజ్జల వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు.

### వైసీపీ ఏజెంట్లతో సజ్జల జూమ్ మీటింగ్

జూన్ 4న కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి జూమ్ మీటింగ్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రూల్స్ ప్రకారం వైసీపీకి పడిన ప్రతిఓటు మనకు వచ్చేలా చూడాలి. కౌంటింగ్ సమయంలో కూటమి నేతలు, కార్యకర్తలు కుట్రలకు వెనుకాడరు. అయినా సంయమనంగా ఉండి, ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకూ కౌంటింగ్ కేంద్రంలో అప్రమత్తంగా ఉండాలి. లేకపోతే కుట్రలు, అక్రమాలు చేసైనా కూటమి గెలుస్తుందని' సజ్జల సంచలన ఆరోపణలు చేశారు. పోస్టల్ బ్యాలెట్‌పై ఏమైనా అనుమానం వస్తే కచ్చితంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఇంకా అవసరమైతే పార్టీ అధిష్టానానికి సమాచారం ఇవ్వాలని పార్టీ ఏజెంట్లకు సూచించారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ గెలుస్తుందని, వరుసగా రెండోసారి జగన్ ఏపీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలలో స్థానికంగా ప్రముఖ సర్వే సంస్థలన్నీ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ గెలిచే అవకాశం ఉందని వెల్లడించాయి. కానీ రాష్ట్రం గురించి అవగాహనా లేని కొన్ని నేషనల్ మీడియా సర్వే సంస్థలు ఇచ్చిన ఎగ్జిట్ పోల్ ఫలితాలు చూస్తే నవ్వొస్తుందన్నారు. ఒడిశాలో బీజేడీకి 0 సీట్లు ఇచ్చారు, తమిళనాడులో 9 సీట్లలో పోటీ చేస్తే 14 చోట్ల గెలుస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలా పలు రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలమైన ఫలితాలు ఇచ్చినట్లు ప్రజలు గుర్తించారన్నారు.

### అన్ని పార్టీలు కలవడంతో భారీ సౌండ్ వచ్చింది

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చలు జరిపి బీజేపీ పంచన చేరారు. అంతా ఏకమై సీఎం జగన్‌ను ఓడించాలని గట్టిగా ప్రయత్నాలు చేశారని, అయినా మేం పేదల కోసం పని చేసినట్లు పేర్కొన్నారు. అన్ని పార్టీలు ఏకం కావడంతో సౌండ్ పెద్దగా వచ్చింది. దాంతో ఎన్నికల కమిషన్ పై సైతం ఒత్తిడి పెంచి రాష్ట్రంలో మార్పులు చేర్పులు జరిగాయా అని అనుమానాలు కలిగినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్లపై ఆఖరికి సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం కోసం పోరాడతామన్నారు. అన్ని పార్టీలు కలవడంతో కౌంటింగ్ పై ఏమైనా ప్రభావం చూపిస్తుందేమోనని అనుమానాలు వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్ సర్వే ప్రకారం.. ఫీల్డ్ లో వచ్చిన ఫలితాల కంటే జూన్ 4న ఓట్ల లెక్కింపులో వైసీపీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓటు వేసేందుకు వచ్చినవారు ఏపీలో జరిగిన అభివృద్ధిని గమనించి ఓటు వేయడం శుభపరిణామం. ప్రజల తీర్పు ఈవీఎంలో ఉంది, కౌంటింగ్ లో భారీ మెజార్టీతో వైసీపీ అఖండ విజయం సాధించే ఛాన్స్ ఉందన్నారు.

# ఏపీలో కూటమికి తిరుగులేని విజయం

కూటమి నేతలు, కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై వారికి కీలక సూచనలు చేశారు. 'శనివారం వచ్చిన ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమి విజయం వైపే మొగ్గు చూపించాయి. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు కాబోతోంది. ఈ ఎన్నికల్లో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పని చేశారు. ఓటమి భయంతో కౌంటింగ్ పై వైసీపీ అర్థం లేని ఆరోపణలు చేస్తోంది. ఇప్పటికే వైసీపీ నేతలు తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని మొదలుపెట్టారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్ల డిక్లరేషన్ పై ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాలపై సైతం కోర్టుకు వెళ్లి హంగామా చేయాలని వైసీపీ చూసింది. ఇదే విధంగా జూన్ 4 కౌంటింగ్ రోజు వైసీపీ శ్రేణులు పలు అక్రమాలు, దాడులకు తెగబడే అవకాశం ఉంది. కూటమి ఏజెంట్లు, అభ్యర్థులు ఆరోజు చాలా అప్రమత్తంగా ఉండాలి. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకుని, అధికారులు నిబంధనలు పాటించేలా పని చేయాలి. ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. మొత్తం ఫలితాల ప్రక్రియ ముగిసేవరకు ఎవరూ అశ్రద్ధ వహించొద్దు. ప్రతి ఏజెంట్ కౌంటింగ్ పూర్తయ్యే వరకు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలి. ఆర్వో వద్ద డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల నుంచి బయటకు రావాలన్నారు చంద్రబాబు.

### అభ్యర్థులు లీగల్ టీంలను అందులో ఉంచుకోవాలి

రాష్ట్రంలో ఎన్డీయేకు 21 వరకు ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని పలు ఎగ్జిట్ పోల్స్ లో వెల్లడైందన్నారు బీజేపీ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 53 శాతం ఓట్లతో భారీ సీట్లు సాధించి మనం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడైనా ఓట్ల లెక్కింపులో అనుమానాలు ఉంటే వెంటనే రీకౌంటింగ్ అడిగాలని కూటమి అభ్యర్థులకు ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైసీపీ, జూన్ 4న ఓట్ల లెక్కింపు సమయంలో కూడా ఘర్షణకు దిగే అవకాశం ఉందన్నారు. అందుకే కూటమికి చెందిన ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని పురంధరేశ్వరి, జనసేన నేత నాదెండ్ల మనోహర్ సూచించారు

# పోస్టల్ బ్యాలెట్లపై సుప్రీంను ఆశ్రయించిన వైసీపీ

పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఈ అంశంలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో, వైసీపీ కూడా సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసింది. తమ వాదన కూడా విన్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలంటూ అత్యున్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారంపై ఆర్వో స్పెసిమన్ సిగ్నేచర్ ఉంటే చాలని, హోదా వివరాలతో కూడిన స్టాంపు లేకపోయినా ఫర్వాలేదని ఇటీవల ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, సంతకంతో పాటు హోదా వివరాలను కనీసం చేతి రాతతో అయినా రాసి ఉండాలని గతంలో ఈసీనే చెప్పిందని వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోలేమని, ఒకవేళ పిటిషనర్ కు అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవాలన్న ఈసీ వాదనలతో ఏకీభవిస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, రేపే ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఆసక్తి కలిగిస్తోంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్

కిష్టయ్య మరణం నాటికి ఆయన కొడుకు కూతురు చిన్నపిల్లలు కావటంతో వారి చదువుతో సహా ప్రతి కష్టకాలంలో అండగా నిలుస్తూ వస్తున్నారు కేటీఆర్. కిష్టయ్య కుటుంబానికి గుండె ధైర్యమిస్తూ వారి బాగోగులు చూసుకొంటున్న కేసీఆర్ నాడు కిష్టయ్య బిడ్డ ఎంబీబీఎస్ వైద్య విద్యకోసం అవసరమైన ఆర్థికసాయం అందించారు. ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న కిష్టయ్య కూతురు ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతోంది. అందుకు మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజు కోసం కావాల్సిన 24 లక్షల రూపాయల చెక్కును నంది నగర్‌లో కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కిష్టయ్య కుమారుడు రాహుల్ చేస్తున్న ఉద్యోగం గురించి కేసీఆర్ ఆరా తీశారు. వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు."రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తూ నాయిన చనిపోయినప్పుడు మీరు చిన్న పిల్లలు. కష్టకాలంలో కూడా అమ్మ మిమ్ములను ఎంతో కష్టపడి సాదుకుంది, చదివించింది. ఇప్పుడు మీరు ప్రయోజకులయ్యారు. అమ్మకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలి. మీకు ఏ సమయంలోనైనా నా సహకారం ఉంటూనే ఉంటుంది." అని కేసీఆర్ వారికి భరోసా ఇస్తూ బాధ్యతలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబాన్ని ఇంటి పెద్దలా అదుకుంటున్న కేసీఆర్ కు కిష్టయ్య కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.ఈ సందర్భంగా అమరుడు పోలీస్ కిష్టయ్య భార్య పద్మావతి మాట్లాడుతూ "4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరి 10 ఏళ్లు పూర్తయింది. మా నుండి పోలీస్ కిష్టయ్య దూరమై 15 సంవత్సరాలు గడిచిపోయాయి. ఆనాడు చిన్న పిల్లలను పట్టుకొని నా తండ్రి లాంటి కేసీఆర్ సార్ దగ్గరకు వచ్చాను. మీ కుటుంబానికి నేనున్నానని ఆనాడు కేసీఆర్ గారు మాట ఇచ్చారు. బాధ పడకమ్మా, నీ పిల్లలను నేను చూసుకుంటా అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే మా పిల్లలకు మా కుటుంబానికీ అన్ని విధాలా అండగా ఉన్నారు. నా బిడ్డ మెడికల్ కాలేజీలో చదువుకు డబ్బులు ఇస్తున్నారు. 6వ తరగతి నుంచి ఇప్పటి వరకు అన్ని విధాలా అసరాను అందిస్తున్నారు." అని తెలిపింది. పోలీస్ కిష్టయ్య కొడుకు రాహుల్ మాట్లాడుతూ "మేము 6వ తరగతిలో ఉన్నప్పుడు మా నాన్న తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసి చనిపోయారు. మాకు ఊహ తెలియని సమయంలోనే మా నాన్న చనిపోయారు. నాడు మా అమ్మకు కేసీఆర్ మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మమ్మల్ని చూసుకుంటున్నారు. చెల్లె మెడిసిన్ చేయించారు. ఇవాళ పీజీ కోసం మళ్లీ డబ్బులు ఇచ్చారు. మాకు అన్ని విధాలా అండగా ఉన్నారు. మమ్మల్ని కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. మా అమ్మకు ఒక్క తండ్రి లెక్క కేసీఆర్ అన్ని విధాలా అండగా ఉన్నారు. మా నాన్న కల నెరవేరింది. కానీ మా మధ్య మా నాన్న లేకపోవడం బాధగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు పూర్తి కావడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్న ఉంటే ఇంకా బాగుండు అని ఉంది." అని తన మనసులో మాట చెప్పారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

**- తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు జూన్ 2**

**- మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** ఎందరో త్యాగ ధనుల త్యాగ ఫలితం...అమరవీరుల పుణ్య ఫలమే మన తెలంగాణ అని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భ0గా మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ.. ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా..అరవై ఏళ్ల కల సాకారం కావడంలో అమరుల పాత్ర ఎనలేనిదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తెలంగాణ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబు దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, ఎంపీపీ కొండ శంకర్, టిపీసీసీ ఎలక్షన్ కమిటీ మెంబర్ శశిభూషన్ కాచే, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ ఎఎంసి చైర్మన్లు ఆకుల కిరణ్, శ్రీరాంభట్ల సంతోషిని, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంత రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, ఓడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం, మూల పురుషోత్తం రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డి, పెండ్రి సురేష్ రెడ్డి,అజీమ్ ఖాన్, కుదుదుల వెంకన్న,నూకల బాణయ్య, ఎరుకల ప్రవీణ్,గొల్లపల్లి శ్రీనివాస్, పర్శవేని మోహన్, గుండా రాజు, మంథని సురేష్, రాం రాజశేఖర్, దాసరి గట్టయ్య,బడికెల లింగయ్య, మారుతి, మంథని విజయ్ కుమార్, డిగంబర్, కెడిసిసి మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించిన పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఆవిర్భావమని కెసిఆర్ ఆలోచన విధానంతోనే తెలంగాణ చిందించిందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజస్థాన్‌లో శరవేగంగా బెల్లంకొండ 'టైసన్ నాయుడు' షూటింగ్

ఛత్రపతి వంటి భారీ డిజాస్టర్ తర్వాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న తాజా చిత్రం టైసన్ నాయుడు. భీమ్లానాయక్ ఫేమ్ సాగర్ కే చంద్ర ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. 14 రీల్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్ తో రామ్ ఆచంట  గోపి ఆచంట ఈ సినిమాను నిర్మిస్తున్నారు.


ఈ చిత్రంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనే సీరియస్ పోలీస్ పాత్రలో బెల్లంకొండ కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.అయితే ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రాజస్థాన్‌లో శరవేగంగా జరుపుకుంటున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. రాజస్థాన్‌లో 100 మంది ఫైటర్లు, 300 మంది జూనియర్ ఆర్టిస్టులతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా మూవీ షూటింగ్ సెట్స్ నుంచి ఫొటోలను విడుదల చేసింది. ఇక ఈ ఫొటోలలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఫైట్ సీన్‌లో పాల్గొన్నట్లు కనిపిస్తుంది.




# దుమ్మురేపిన విశ్వక్ సేన్..

## 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంతంటే.?

టాలీవుడ్ నటుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. కృష్ణచైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తుంది. పాజిటివ్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్న ఈ సినిమా ఫస్ట్ డే రికార్డ్స్‌ను మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఈ మూవీ ఫస్ట్ డే బాక్సాఫీస్ వద్ద రూ.8.2 కోట్లు వసూళ్లు చేసినట్లు తెలిపారు. ఇక రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హీరోది గోదావరిలోని ఓ లంకగ్రామం. పేరు లంకల రత్నాకర్(విశ్వక్‌సేన్). వృత్తి దొంగతనం. జీవితంలో ఎలాగైనా ఎదగాలనేది ఇతని లక్ష్యం. దానికోసం ఎందర్నయినా బురిడీ కొట్టించేస్తుంటాడు. ఆ ఏరియాలో.. నానాజీ(నాజర్), దొరస్వామిరాజు(గోపరాజు రమణ)ల ఆధిపత్యపోరు నడుస్తుంటుంది. వీరిలో దొరస్వామిరాజు ఆ ప్రాంత ఎమ్మెల్యే. దాంతో ఎలాగొలా దొరస్వామిరాజు పంచన చేరతాడు రత్నాకర్. నిదానంగా ఆ వర్గంలో కీలకంగా మారతాడు. ఆ తర్వాత ఆ వర్గానికే నాయకుడవుతాడు. దొరస్వామితోనే పోటీకి దిగి ఎమ్మెల్యే కూడా అవుతాడు. ఇక అక్కడ్నుంచి రత్న ఎలా మారాడు? నానాజీ కూతురు బుజ్జి(నేహాశెట్టి)తో ప్రేమలో ఎలా పడ్డాడు? రత్నాకర్‌కీ, రత్నమాలకీ ఉన్న సంబంధం ఏంటి? ఈ ప్రశ్నలకు సమధానమే మిగిలిన కథ.




## రంగస్థలం తరహాలో

# విలేజ్ సెట్



రామ్‌చరణ్ 'గేమ్‌చేంజర్' షూటింగ్‌లో ఓవైపు బిజీగా ఉంటే.. మరోవైపు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో చేయనున్న ఆయన తదుపరి సినిమాకు సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. క్రీడా నేపథ్యంతో కూడిన గ్రామీణ కథతో తెరకెక్కనున్న ఈ పాన్ ఇండియా సినిమాకోసం హైదరాబాద్ నడిబొడ్డున ఒక విలేజ్ సెట్‌ను మేకర్స్ నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ నివాసానికి అతి చేరువలో ఈ భారీ సెట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సినిమా షూటింగ్ 75శాతం ఈ సెట్‌లోనే జరగనున్నదట. ఈ సెట్ పూర్తికావడానికి కనీసం రెండు నెలలైనా పడుతుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. గతంలో రామ్‌చరణ్ 'రంగస్థలం' కోసం కూడా ఇలాగే ఓ విలేజ్ సెట్‌ని నిర్మించిన విషయం తెలిసిందే. ఆ సెట్ అప్పట్లో చర్చనీయాంశంగా నిలవడమేకాక, సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు బుచ్చిబాబు కూడా గురువు దారిలోనే పయనిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇంకా పేరు నిర్ణయించని ఈ సినిమాకోసం రామ్‌చరణ్ తన శరీరాకృతిని మార్చుకునే పనిలో ఉన్నారట. జాన్వీకపూర్ కథానాయికగా నటించనున్న ఈ సినిమాకు ఏ.ఆర్.రెహమాన్ స్వరాలందించనున్న విషయం తెలిసిందే. మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ ఈ భారీ బడ్జెట్ సినిమాను నిర్మిస్తున్నది.

# హీరో నిఖిల్‌కు 'స్వయంభూ' టీమ్ స్పెషల్ బర్త్ డే విషెస్



టాలీవుడ్ యువ కథానాయకుడు నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సంయుక్తా మేనన్, నభా నటేష్ కథనాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ కోసం సంయుక్తా మేనన్ హార్స్ రైడింగ్ కూడా నేర్చుకుంటుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే సినిమా నుంచి నిఖిల్ ఫస్ట్ లుక్‌తో పాటు సంయుక్తా మేనన్, నభా నటేష్ లుక్‌లను విడుదల చేయగా నెట్టింట వైరలవుతున్నాయి.అయితే నేడు నిఖిల్ పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ నిఖిల్‌కు బర్త్ డే విషెస్ తెలుపుతూ మూవీ నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కదనరంగంలోకి దూకిన ఓ యోధుడిగా నిఖిల్ కనిపిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా ఈ మూవీ విడుదల కానుండగా.. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మూవీకి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్. స్వయంభు చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న చాందిని చౌదరి 'యేవమ్'




టాలీవుడ్ యువ నటులు చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కన్నడ నటుడు యుగంధర్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'యేవమ్'. నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమాను నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తుండగా.. ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు చాందిని చౌదరి, ఆషురెడ్డిలతో పాటు భరత్‌రాజ్, కన్నడ రాయల్ స్టార్ యుగంధర్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ఆకట్టుకున్నాయి.

ఇప్పుడు తాజాగా మూవీ విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను జూన్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వికారాబాద్ లో వరుసగా హత్యలు జరుగుతుండగా.. ఈ హత్యలు ఎవరు చేస్తున్నారు అనేది ఇన్వెస్టిగేషన్ చేయడానికి ఆ ప్రాంతంలో పోలీస్ గా జాయిన్ అవుతుంది చాందిని. మరి ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది చివరకి చాందిని పట్టుకుంటుందా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## పిల్లల్ని పెంచడం యూట్యూబ్ చూసినంత ఈజీ కాదు..

# శర్వానంద్ 'మనమే' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మనమే. ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌తో పాటు టీజర్ రిలీజ్ చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రయూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.కథను రివీల్ చేయకుండా ట్రైలర్‌ను కట్ చేశారు మేకర్స్. శర్వానంద్, కృతి శెట్టి కలిసి ఒక బాబుని పెంచుతున్నట్లు కనిపిస్తుంది. అయితే ఆ బాబు ఎవరు అనేది తెలియకుండా ఉంది. ఇక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో విక్రమ్ ఆదిత్య, సీరత్ కపూర్, ఆయేషా ఖాన్, వెన్నెల కిషోర్, రాహుల్ రవీంద్రన్, రాహుల్ రామకృష్ణ, శివ కందుకూరి, సుదర్శన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.




# పాక్ నుంచి తెచ్చిన ఏకే-47 తుపాకులతో..

## సల్మాన్ హత్యకు బిష్ణోయ్ గ్యాంగ్ కుట్ర..!



బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్  ఇంటి వద్ద ఇటీవలే కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా నటుడి హత్యకు కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా సల్మాన్‌ను టార్గెట్ చేసిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ .. పక్కా స్కెచ్‌తో సల్మాన్‌ను అంతమొందించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. సల్మాన్‌ను పన్వెల్ లోని అతని ఫామ్‌హౌస్ వద్ద హత్య చేసేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ పక్కా ప్లాన్‌తో ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు పొరుగు దేశం పాకిస్థాన్ నుంచి పలు ఆయుధాలను కూడా కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఏకే-47, ఎం16, ఏకే-92 తుపాకులు, హై-కాలిబర్ ఆయుధాలను తెప్పించినట్లు తెలిపాయి. ఏకే-47 తుపాకులతో సల్మాన్ కారును చుట్టుముట్టి కాల్పులు జరిపేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం. లేదంటే పన్వేల్‌లోని ఫామ్‌హౌస్‌లోకి దూసుకెళ్లి సల్మాన్‌పై దాడి చేసి హతమార్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు సల్మాన్ ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన 20 మంది రెక్కీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా సల్మాన్ కదలికలను ఎప్పటికప్పుడు గ్యాంగ్‌స్టర్స్‌కు చేరవేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం వీరి కోసం పోలీసులు గాలింపు చేపడుతున్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఎందుకింత మోజు.?

- వీళ్లకు మూటలే ముద్దు, పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అధికారులను సైతం పక్కతోవ పట్టిస్తున్న చైన్ మెన్ ల్లు
- తూతూ మంత్రంగా కూల్చివేతలు, గ్యాకట్టర్ పెట్టేది లేదు, పూర్తిగా కూల్చేది లేదు
- సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిదే రాజ్యమా.?






**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చైన్ మెన్ లదే పైచేయి, రాజకీయ నాయకులకు మూటలు ఇస్తే ఎన్ని అంతస్తులు అయినా నిర్మించుకోవచ్చు. అధికారులకు వాటా వెళ్ళితే ఇంకేముంది చర్యలు తీసుకోవలసిన అధికారులు కళ్ళు ఉన్న గుడ్డి వాళ్ళు గా మారిపోతున్నారు. ఇంత భారీగా జరుగుతున్న అవితీతి అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, జోనల్ కమిషనర్ రవి కిరణ్ స్పందించక పోవటం వలన జిహెచ్ఎంసి అధికారులపై ప్రజలకు పూర్తి అసహనం పెరుగుతుంది. నలుగురు నవ్వి పోదురు నాకేదిలే సిగ్గు అన్న చందంగా టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారం మారింది. అక్రమ నిర్మాణదారులు మాత్రం ఫిర్యాదుదారులకు, సామాన్య ప్రజలకు ఏమి చేసుకుంటారో చేసుకోండి అధికారులు ఏం చర్యలు తీసుకోలేరు లంచాలతో కొనేశాం అన్నట్లుగా సవాళ్లు విసురుతున్నారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోయింది ఇక్కడ దాదాపు 100 మంది వరకు బిల్డర్లు అక్రమ నిర్మాణాలను నమ్ముకొని 40 గజాల నుండి 250 గజాల స్థలాలలో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా 5, ఆరు అంతస్తుల అక్రమ నిర్మాణాలు నిర్మించడం ఇక్కడ ప్రజాప్రతినిధులకు బిల్డర్లకు, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అధికారులకు కాసుల పంటగా మారింది. ఎదురింటి నెంబర్ 12-10-590/33/బి భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న ఓ చోట నాయకుడి పేరు చెప్పి టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేయలేదు కూల్చివేతలు అంటారా ఆల్రెడీ లంచాలు తీసుకున్నారు కాబట్టి కూల్చివేతల మాటే లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తే సమాధానం ఉండదు అవినీతి అంతస్తులు నిర్మిస్తూ ఎవరికీ సమాధానం చెప్పనవసరం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అందరికి మూటలు ఇచ్చాము కావున ఒక అంతస్తూ కాదు ఎన్ని అంతస్తుల నిర్మాణం చేసిన అడిగే వాడు లేదు అన్నట్టు ఉంది సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలోని వ్యవహారం. అధికారులు, చైన్ మెన్ లు అక్రమ నిర్మాణాలకు రంగులు వేసిన తర్వాత పత్రికల్లో కథనాలు వస్తే నోటీసు ఇచ్చామని సమాధానం ఇవ్వడం రంగులు వేసే వరకు అక్రమ నిర్మాణం చేస్తుంటే సిబ్బందికి అధికారులకు కనిపించలేదా అప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు నోటీసులు అంటే లంచాలు బాగానే తీసుకున్నారని అర్థం కదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అంతేగా లంచాలు తీసుకోబట్టే నోటీసులు ఇవ్వరు చర్యలు తీసుకోరు నోటీసులు ఇచ్చిన దానిని మీడియాకు చూపించారు ఎందుకంటే అసలు వాళ్ళు నోటీసులు ఇస్తే కదా లంచాలు తీసుకొని హాయిగా తప్పుడు సమాచారం ఇస్తూ అటు ఉన్నత అధికారులను ఇటు ప్రజలను మీడియాను తప్పుదోవ పట్టిస్తూ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం భ్రష్టు పట్టిపోతోంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సమాధానంమాత్రం ఏసీపీ, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ నుండి సమాధానం రాదు. చోటామోటా నాయకుల తో పాటు ప్రతిసర్కిల్ లో టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు, టీపీవోలు, చైన్ మెన్ లు కలెక్షన్ ఫుల్ గా చేసుకున్నారని ప్రజల్లో ఆరోపణ వెల్లువెత్తుతాయి. ఈ త్రోవలోనే గతంలో కూల్చివేసిన అక్రమ నిర్మాణాలను భారీగా లంచాలు తీసుకొని యధావిధిగా నిర్మానులు చేయించడం తిరిగి ఫిర్యాదు చేసిన వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనక టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి కారణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే టౌన్ ప్లానింగ్ అధికారులు అమ్ముడుపోయి పూర్తిగా అక్రమా నిర్మాణంకి వత్తాసు పలుకుతూ నిర్మాణంను దగ్గరుండి కట్టిస్తున్నారు. నార్త్ జోన్ పరిధిలో ఉన్న సర్కిల్లో టౌన్ ప్లానింగ్ ఏసీపీ లపై సెక్షన్ ఆఫీసర్లపై చైన్ మెన్లపై ఏసీబీ విచారణ జరిపితే ఈ అవినీతిలో పాలుపంచుకున్న ఉద్యోగుల బాగోతం బట్టబయలు అవుతాయని ప్రజలు గుసగు సలాడుకుంటున్నారు. తెలంగాణలో టౌన్ ప్లానింగ్ విభాగంపై ఏసీబీ అధికారులు రైడ్ లు చేసిన ఎవరి మీద ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్న అధికారుల ధైర్యంమా.?

### జోనర్ కమిషనర్ ఆదేశాలకు లెక్కలేదా.?

జిహెచ్ఎంసి నార్త్ జోన్ పరిధిలో జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆదేశాలకు లెక్క లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలపై పత్రికలో కథనాలు వస్తే జోనల్ కమిషనర్ కు బాధితులు దానిపై ఫిర్యాదు చేస్తే జోనల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం ఆయన బాధ్యతకు నిదర్శనం కానీ జోనల్ కమిషనర్ ఆదేశాలను టౌన్ ప్లానింగ్ ఏసీపీలు మాత్రం అసలు లెక్క చేయడం లేదు అక్రమ నిర్మాణాలపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా ఒకవేళ తీసుకున్న తూతూ మంత్రంగా రెండు ఇటికలు కూల్చివేసి జోనల్ కమిషనర్ కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విధంగా నార్త్ జోన్ జోనల్ కమిషనర్ పరిధిలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ ల సెక్షన్ ఆఫీసర్ల చైన్ మెన్ ల అవినీతి రాజ్యమేలుతుంది. అందుకే అక్రమ నిర్మాణదారులకు బిల్డర్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు అంటే అంత ప్రేమ కాబోలు బహుశా.

# సిట్టింగ్ స్థానాన్ని కైవాసం చేసుకున్న బిఆర్ఎస్

- ముఖ్యమంత్రి సొంత జిల్లాలో తొలి ఎదురు దెబ్బ - స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నాగర్ కుంట నవీన్ రెడ్డి
- హెూరాహెూరి పోరులో స్థానాన్ని నిలబెట్టుకున్న బీఆర్ఎస్ - కౌంటింగ్ నుండి మధ్యలోనే వెళ్లిపోయిన మన్నె జీవన్ రెడ్డి
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార పార్టీ అయినా తప్పని ఓటమి





**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి సొంత జిల్లాలో నెలకొన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నడుమ హెూరాహెూరి పోరు నెలకొంది. చివరికి హెూరా హెూరుపోరులో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. సిట్టింగ్ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నిలబెట్టుకుంది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో తొలి ఎదురు దెబ్బ తగిలినట్టు అయిందని, సొంత పార్టీ నాయకులు సైతం మాట్లాడుకోవడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరపున నాగర్ కుంట నవీన్ రెడ్డిని అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. నిర్ణయించిన తొలి రోజు నుండి నవీన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు తీసుకొని స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్లను సమన్వయం చేసుకుంటూ విజయం సాధించారు. ఉప ఎన్నిక కౌంటింగ్ సమయంలో టిఆర్ఎస్ స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని గ్రహించిన అధికార పార్టీ అభ్యర్థి మన జీవన్ రెడ్డి మధ్యంతరంలో కౌంటింగ్ సెంటర్ నుండి వెళ్లిపోయారు. అధికార పార్టీ, ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు అయినా అధికార పార్టీకి ఓటమి కలిగింది. ఓటింగ్ పూర్తి అయిన నాటినుండి కచ్చితంగా గెలుస్తామని ధీమాతో బీఆర్ఎస్ పార్టీ ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మహబూబ్ నగర్ లోని కౌంటింగ్ సెంటర్లో నియామక పత్రం అందుకున్న తర్వాత షాద్నగర్ అంబేద్కర్ విగ్రహానికి, కొత్తూరు లోని జ్యోతిరావు బాబు పూలే విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఈ గెలుపును జీవితాంతం గుర్తుంచుకుంటామని కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ విజయం అంకితం చేస్తున్నానని తెలిపారు

### ఇది ప్రస్థానం..

మొట్టమొదటిసారి 2014లో రాజకీయ అరంగేట్రం చేసి ఉమ్మడి కొత్తూరు మండల జడ్పిటిసి గా ఎన్నికై మహబూబ్నగర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గా నాగర్కుంట నవీన్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. 2019 ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు దృష్ట్యా స్తబ్దుగా ఉన్నారు. 2024 ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ అభ్యర్థి అయినా అంజయ్య యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆ ఎన్నికల్లో పార్టీ పరాజయం సాధించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పార్టీ టికెట్ తీసుకొని దృఢమైన సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా పలుకుబడి ఉండడంతో రాష్ట్రంలో పార్టీ అధికారాన్ని కోల్పోయిన ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోగలిగారు

# దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనుడు కెసిఆర్

- ఆధునిక భారతంలో మరో స్వాతంత్ర్య పోరాటం ఇది
- ఎక్స్ వేదికగా కెటిఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని.. దశాబ్దం గడిచిన సందర్భమిదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. ఆధునిక భారతం కళ్లారా చూసిన మరో స్వాతంత్ర్య పోరాటం తెలంగాణ ఉద్యమం అని అభివర్ణించారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. అన్ని వర్గాలు కొట్లాడి, పోట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మనది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా ఈ దశాబ్ద ప్రయాణం అనితర సాధ్యంగా సాగింది. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలను మన తెలంగాణ పదేళ్లలో చేసి చూపింది. నాడు కరవు, రాళ్లురప్పలు, కల్లోలిత తెలంగాణ.. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. 60 ఏండ్ల విధ్వంస గాయాలను.. పదేండ్ల వికాసంతో మాన్పేసుకున్నామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మరో స్వాతంత్ర్య పోరాటమని తెలిపారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలు దశాబ్దంలో అయ్యాయని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా దశాబ్దం గడిచిందని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ కొనసాగాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ట్వీట్ చేశారు. దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆధునిక భారతం కళ్లరా చూసిన మరో స్వాతంత్ర్య పోరాటం మన తెలంగాణ ఉద్యమం. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిది. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. సబ్బండ వర్గాలు కొట్లాడి, పొట్లాడి మా రాష్ట్రం మాకంటూ సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది అని అన్నారు.

# ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ రాలేదు

- అన్ని పార్టీలు..ప్రజల పోరాటంతో సాకారం
- బిజెపి కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది
- ఆవిర్భావ దినోత్సవంలో ఎంపి లక్ష్మణ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకుందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి భాజపా మద్దతు తెలిపి పోరాటం చేసిందన్నారు. ఏ ఒక్కరితోనే తెలంగాణ ఏర్పాడలేదన్నారు. అన్ని పార్టీలు, ప్రజలు ముందుండి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు బిజెపి బేషరతుగా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లుకు మద్దతు ఇస్తామని అప్పట్లో రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ కోసం గళమెత్తారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారు. 1200 మంది బలిదానాల మీద తెలంగాణ ఏర్పడింది. ఉద్యమ సమయంలో సోనియా గాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక బలిదేవతను ఎలా ఆరాధిస్తున్నారు? కేసీఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించింది. రేవంత్ రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్‌ను విస్మరిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదన్నారు. సకల జనులు పోరాటం చేసి సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అమలు చేయకపోవడం వల్లే కేసీఆర్‌ను గద్దె దించారు. ఆయన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని లక్ష్మణ్ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని భాజపా ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. భారాస బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు. అవినీతితో రాజ్యమేలుతూ తెలంగాణను ఆ పార్టీ పెద్దలకు ఏటీఎంగా మార్చారని ఆరోపించారు. 6 గ్యారంటీలు సహా ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. ఏ వర్గం ప్రజలను కదిలించినా ఆశాంతి, ఆగ్రహమే కనిపిస్తోందని చెప్పారు. ఉద్యమ ఆకాంక్షల అమలుకు మరో పోరుకు భాజపా సిద్ధమని బండి సంజయ్ తెలిపారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవం

-శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని

- తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులు తెలంగాణలో కనిపిస్తాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ సేవల్లో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ అందించిన సహకారం ప్రతి భారతీయుడికి గర్వకారణ మని తెలిపారు. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. తెలంగాణప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. దేశాభివృద్ధికి అందించిన సహకారం మరువలేనిది.. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి తెలంగాణ ప్రత్యేకతలు.. తెలంగాణ అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రం, దేశాభివృద్ధికి అందించిన సహకారం ప్రతి భారతీయునికి గర్వకారణం . గొప్ప చరిత్ర,విశిష్టమైన సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం..'నరేంద్ర మోదీ..

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588